ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారత న్యాయవ్యవస్థ ఆదర్శాలను నిలబెడుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. ఆహార ఉత్పత్తులపై ప్యాకెట్ ముందు భాగంలో పోషకాహార లేబులింగ్‌ను మరింత కఠినతరం చేయాలని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థను సుప్రీంకోర్టు ఆదేశించింది.

3. బాల్య వివాహాలను నిర్మూలించే లక్ష్యంతో... రేపు న్యూఢిల్లీలో 'బాల్య వివాహ ముక్త భారత్' పై మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

4. దోహాలో జరుగుతున్న పురుషుల క్రికెట్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్ తొలి సెమీ ఫైనల్‌లో శ్రీలంక-**A**తో - భారత్-**A** జట్టు ఆడుతోంది. టాస్ గెలిచి భారత్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది.

PREZ-CONSTITUTION DAY

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారత న్యాయవ్యవస్థ ఆదర్శాలను నిలబెడుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. న్యూఢిల్లీలో సుప్రీంకోర్టు నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ ముర్ము... గత ఏడెనిమిది దశాబ్దాల్లో సాంకేతికత, మీడియా ప్రభావం

పెరిగిందని, సంస్థల పనితీరులో భారతీయత ప్రతిబింబించాలని, వలసవాద మనస్తత్వం నుంచి బయటపడాలని పేర్కొన్నారు. శిక్షకు బదులు న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ, సత్వర న్యాయం కోసం భారతీయ న్యాయ సంహిత అమలును బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

బైట్ ... ద్రౌపది ముర్ము

NSD

CONSTITUTION DAY

1949లో ఇదే రోజున రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా నేడు రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రభుత్వాలతో పాటు స్వయం ప్రతిపత్తి సంస్థలు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టి, 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

NSD

HM-SAMVIDHAN GAURAV DIVAS

రాజ్యాంగం కేవలం పరిపాలనకు మార్గదర్శి మాత్రమే కాదని, దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, విలువలను ప్రతిబింబించే పత్రమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 'సంవిధాన్ గౌరవ్ దివస్'లో మాట్లాడుతూ ఆయన... రాజ్యాంగాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, యువతలో రాజ్యాంగ స్ఫూర్తిని నింపేందుకు 2015 నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు.

NSD

REV VP-CONSTITUTION DAY PROGRAMME

భారత రాజ్యాంగం కేవలం చట్టపరమైన చట్రం మాత్రమే కాదని, అది దేశ సజీవ చైతన్యమని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన... ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాతలు స్వతంత్ర భారతదేశానికి అందించారని అన్నారు.

ఈ సందర్భంగా రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లోని అన్ని భాషల్లో భారత రాజ్యాంగాన్ని ఉప రాష్ట్రపతి విడుదల చేశారు. మొత్తం 22 షెడ్యూల్డ్ భాషలలో రాజ్యాంగాన్ని విడుదల చేయడం... భారత భాషా వైవిధ్యానికి, ప్రజాస్వామ్య సమ్మిళితత్వానికి, రాజ్యాంగ విలువలకు నిదర్శనమని తెలిపారు. ప్రపంచంలో మరెక్కడా ఇన్ని భాషలలో రాజ్యాంగం అందుబాటులో లేదని అన్నారు. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఉప రాష్ట్రపతి... డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌తో పాటు రాజ్యాంగ పరిషత్‌లోని ఇతర మహనీయులకు నివాళులర్పించారు.

బైట్ ... రాధాకృష్ణన్

NSD

BAL VIVAH MUKT-TOMORROW

'సంపూర్ణ ప్రభుత్వం', 'సంపూర్ణ సమాజం' విధానం ద్వారా బాల్య వివాహాలను నిర్మూలించే లక్ష్యంతో... రేపు న్యూఢిల్లీలో 'బాల్య వివాహ ముక్త భారత్' పై మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. 2024 నవంబర్ 27న ప్రారంభమైన ఈ జాతీయ ప్రచార ఉద్యమం రెండో వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతోంది. బాల్య వివాహ రహిత భారత్ దిశగా ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించేందుకు... వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు, మంత్రిత్వ శాఖలు, విభాగాలు, బాల్య వివాహ నిషేధాధికారులు, శిశు సంక్షేమ కమిటీ సభ్యులు, జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ, పౌర సమాజ సంస్థలను ఈ కార్యక్రమం ఒకచోటకు చేరుస్తుందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

NSD

FSSAI

ఆహార ఉత్పత్తులపై ప్యాకెట్ ముందు భాగంలో పోషకాహార లేబులింగ్‌ను మరింత కఠినతరం చేయాలని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థను సుప్రీంకోర్టు ఆదేశించింది. కేవలం 'యాడెడ్ షుగర్', 'యాడెడ్ ఫ్యాట్' కాకుండా మొత్తం చక్కెర, కొవ్వుతో పాటు ఉప్పును ముఖ్య పోషక అంశాలుగా గుర్తించాలని స్పష్టం చేసింది. వినియోగదారులు ఆహార ప్యాకెట్లపై స్పష్టమైన సమాచారాన్ని సులభంగా గుర్తించి, సరైన ఎంపికలు చేసుకోవడానికి, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవడానికి ఈ నిబంధనలు దోహదపడతాయి.

NSD

UP-SP-MANIFESTO

2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ లక్నోలో 'జన్–మన్ కా మానిఫెస్టో' విడుదల చేశారు. ఈ ప్రణాళికలో భాగంగా ఉపాధి, విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలపై హామీలు ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ పోస్టుల భర్తీ, పారదర్శక నియామకాలు, స్కాలర్ షిప్‌లు, నైపుణ్య శిక్షణ, విదేశీ విద్యకు ఆర్థిక సాయం, స్టార్టప్ ప్రోత్సాహం, పాత పెన్షన్ విధానం ఇందులో ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రైతుల విద్యుత్ బకాయిల 100 శాతం మాఫీ, ఉచిత వ్యవసాయ విద్యుత్, నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ అందిస్తామని ప్రకటించారు.

NSD

SCINDIA- DOP REVENUE

2025–26 ఆర్థిక సంవత్సరంలో తపాలా శాఖ దాదాపు 16 శాతం వృద్ధి నమోదు చేసిందని, వార్షిక ఆదాయం సుమారు 13 వేల 200 కోట్ల రూపాయల నుంచి దాదాపు 15 వేల 500 కోట్ల రూపాయలకు పెరిగిందని కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 19 వేల 800 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు, 2030 నాటికి తపాలా శాఖను లాభదాయక సంస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని ఆయన పేర్కొన్నారు.

బైట్ ... సింధియా

NSD

CRICKET-ASIA-CUP

దోహాలో జరుగుతున్న పురుషుల క్రికెట్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్ తొలి సెమీ ఫైనల్‌లో శ్రీలంక-**A**తో - భారత్-**A** జట్టు ఆడుతోంది. కడపటి సమాచారం అందే సమయానికి భారత్ 38 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగులు చేసింది. అంతకుముందు టాస్ గెలిచిన భారత కెప్టెన్ తిలక్ వర్మ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నారు.

NSD

PM - MANN KI BAAT:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ఆదివారం ఉ దయం 11 గంటలకు ఆకాశవాణి ద్వారా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' ద్వారా దేశ విదేశాల్లోని ప్రజలతో తమ ఆలోచనలను పంచుకుంటారు. ఇది 'మన్ కీ బాత్' 140వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి దూరదర్శన్ నెట్‌వర్క్, ఎఐఆర్ న్యూస్ వెబ్‌సైట్ న్యూస్‌ఆన్‌ఎయిర్ మొబైల్ యాప్‌లలో ప్రసారం అవుతుంది. అలాగే ఎఐఆర్ న్యూస్, డిడి న్యూస్, పిఎంఓ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. హిందీ ప్రసారం పూర్తయిన వెంటనే ఆకాశవాణి ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ భాషలలో ప్రసారం చేస్తుంది.

NSD

MEA MoS - SOMALIA

విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటా... సొమాలియా విదేశాంగ సహాయ మంత్రి అలీ మొహమ్మద్ ఒమర్‌తో న్యూఢిల్లీలో ఈరోజు సమావేశమయ్యారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై వారు చర్చించారు. ఇందులో అభివృద్ధి సహకారం, సామర్థ్య నిర్మాణం, ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించారు.

NSD

CONSTITUTION DAY

The Constitution Day (Samvidhan Diwas) is being observed today to commemorate the adoption of the Constitution of India by the Constituent Assembly on this day in 1949. Since 2015, the Constitution Day has been observed as an occasion to reflect upon the principles and values enshrined in the Constitution. Various activities are being organised across the country by Ministries and Departments of the Government, State and Union Territories Governments, autonomous bodies and institutions to mark the occasion.

<><><>

Prime Minister Narendra Modi has called upon citizens to uphold the spirit of the Constitution and work collectively towards building a developed India by 2047. In an op-ed in daily newspapers in English and Hindi the Prime Minister recalled the adoption of the Constitution in 1949 and urged to place India first in National endeavours.

<><><>

Prime Minister Narendra Modi has extended greetings to all citizens

on the occasion of the 77th anniversary of the Indian Constitution Day. In a social media post, the Prime Minister paid tribute to Dr BR Ambedkar and all the other great luminaries of the Constituent Assembly. He said that the gift they bestowed upon us in the form of the Constitution is an invaluable heritage of Indian democracy.

SANJIO EP-I 26.11.2026

PREZ-CONSTITUTION DAY

President Droupadi Murmu has said that the Indian judiciary has continued to uphold and strengthen the fundamental ideals of justice while adapting to changing circumstances and expectations. Addressing Constitution Day celebrations organised by the Supreme Court in New Delhi this evening, President Murmu said, over the past seven to eight decades, there have been significant changes in various spheres of life and in particular, the influence of technology and media has been growing continuously, becoming increasingly widespread and profound. She said, fom time to time, the Indian judiciary has itself laid special emphasis on judicial accountability and it has helped realise the ideals of the framers of the Constitution. The President said, Indianness should be reflected in every dimension of the working culture of the institutions of the country. She said, over the past few years, there has been significant momentum in efforts to take pride in our heritage and free ourselves from the colonial mindset. President Murmu said, in keeping with the philosophy of replacing punishment with justice, the Indian Judiciary is strengthening the implementation of the Bharatiya Nyaya Sanhita as an instrument for ensuring speedy justice.

<><>ANUPAM/ANAND/1758

SANJIO EP-I 26.11.2026

SCINDIA- DOP REVENUE

Communications Minister Jyotiraditya Scindia today said that department of posts has recorded nearly 16 percent growth in financial year 2025-26, with its annual revenue increasing from around 13 thousand 200 crore rupees to nearly 15 thousand 500 crore rupees. Addressing a press briefing in New Delhi, Mr Scindia said that department aims to achieve revenue of over 19 thousand 800 crore rupees in the current

financial year. The Minister noted that the government aims to transform the Department of Posts from a cost centre into a profit centre by 2030.

BYTE- JYOTIRADITYA SCINDIA

<<<>>> SHIVANG/ 1735

SANJIO EP-I 26.11.2026

JAISHANKAR MEETINGS

External Affairs Minister Dr S Jaishankar held a meeting with Foreign Minister of Seychelles, Barry Faure in New Delhi. They reaffirmed the shared commitment to further strengthening people-centric partnership focussing on health, connectivity, skilling, energy, cyber and AI. Both Ministers also discussed cooperation in Indian Ocean Rim Association, IORA and regional issues.

The External Affairs Minister also met his Mauritius counterpart Dhananjay Ramful and reviewed key areas of bilateral relationship, including progress under the Special Economic Package. Both Ministers reaffirmed commitment to further strengthening the India-Mauritius Enhanced Strategic Partnership and supporting Mauritius' development priorities under India's Vision MAHASAGAR and Neighbourhood First Policy.

<><>Suparna/1722

SANJIO EP-I 26.11.2026

HM-SAMVIDHAN GAURAV DIVAS

Union Home Minister Amit Shah has said that Constitution is not merely a guidebook for governance but a document reflecting the hopes, aspirations and values of the nation. Addressing Sambvidhan Gaurav Divas in New Delhi this evening, Mr Shah said, respecting the Constitution is a very important and proud responsibility for all Indians. He said, it is unfortunate that after Independence, an attempt was made to treat the Constitution merely as a guidebook for running the government and the process of instilling and strengthening its spirit among the country's adolescents, youth, and citizens was forgotten. The Home Minister said, in 2015 Prime Minister Narendra Modi decided that every year 26th November will be celebrated as Constitution Day, so that the highest values of the Constitution could be carried to every school, college, and all citizens.

<><>ANUPAM/1702

SANJIO **EP-I** **26.11.2026**

PM - MANN KI BAAT

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani on Sunday. It will be the 140th episode of the monthly radio programme.

The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

<><> Anupam/Anand/1636

SANJIO EP-I 26.11.2026

BAL VIVAH MUKT-TOMORROW

The Ministry of Women and Child Development will organise a National Level Event on Bal Vivah Mukt Bharat tomorrow in New Delhi. With an aim to eliminate child marriage through a 'whole of Government' and 'whole of Society' approach, the event will mark the second anniversary of the national campaign launched on 27th November 2024. The ministry highlighted that the event will bring together representatives of States and Union Territories, Ministries and Departments, Child Marriage Prohibition Officers, Child Welfare Committee members, National Legal Service Authority (NALSA), and civil society organizations to reaffirm the collective commitment towards a Child Marriage Free India.

The Ministry noted that the occasion will be held in a consonance with the United Nation declaring 27th November as the International Day for the Elimination of Child, Early and Forced Marriage. The Bal Vivah Mukt Bharat Campaign since its launch, has focused on awareness generation, community mobilisation, strengthening the institutional mechanism of Child Marriage Prohibition Officers, encouraging timely reporting of cases and promoting the education, empowerment and well-being of girls.

The Ministry informed that the Bal Vivah Mukt Bharat Portal (https://stopchildmarriage.wcd.gov.in/) serves as a dedicated platform for reporting incidents of child marriage, accessing details of Child Marriage Prohibition Officers, recording awareness activities and taking the pledge against child marriage. Citizens and institutions are encouraged to participate in the campaign and take the pledge to make India free from child marriage through the Bal Vivah Mukt Bharat Portal, MyGov and MY Bharat platforms.

<><><>ABHINAV/ANAND/ 1636

BISHAL DP-I 26.11.2026

REV VP-CONSTITUTION DAY PROGRAMME

Vice President C P Radhakrishnan today said that the Indian constitution is more than a legal framework and it is the living spirit of the nation. Addressing the Constitution Day event in New Delhi this afternoon, Mr Radhakrishnan said, the makers of the constitution gave independent India such a constitution which reflected the aspirations of the people.

(BYTE : VP)

The Vice President also released the Constitution of India in all scheduled languages of the 8th schedule on the occasion. He said that the

release of the Constitution in all 22 Scheduled Languages celebrates India's linguistic diversity, democratic inclusiveness and constitutional values. He said that nowhere else in the world any Constitution available in such a wide range of languages.

(BYTE- VP)

The Vice President extended his greetings to fellow countrymen and paid tribute to Dr BR Ambedkar and all the other great luminaries of the Constituent Assembly. He said Dr. Ambedkar's extraordinary contribution continues to guide India's democratic journey. Mr Radhakrishnan said that their wisdom, vision and dedication gave independent India a Constitution that reflects the aspirations of its people.

(BYTE- VP)

In his address, Minister for Law and Justice Arjun Ram Meghwal said, India is known as mother of democracy. He said, in 2015, the Narendra Modi Government decided to celebrate Constitution Day every year on 26th November. Mr Meghwal said, Constitution Day is an important occasion to aware people on the constitution of India and its journey in ther last 77 years. Mr Meghwal also paid tributes to the members of constituent assembly who framed the constitution of India.

(BYTE : MEGHWAL)

<><>AKSHIT/ANUPAM/1339

BISHAL DP I 26.11.26

SC-FSSAI-LABELS

The Supreme Court has directed the Food Safety and Standards Authority of India (FSSAI) to strengthen front-of-package nutrition labelling on food products to help consumers make healthier dietary choices. A bench of Justices J B Pardiwala and K Vinod Chandran ruled that the labels must highlight total sugars and saturated fat, instead of added sugar and added fat, alongside salt as nutrients of concern. The court also directed FSSAI to provide separate hexagonal symbols for each of the three nutrients, rather than a single combined symbol. Each hexagon must carry a standardised pictorial representation along with the corresponding warning - 'High Fat', 'High Sugar' or 'High Salt'. The court said the labelling system should align with the food safety regulator's long-standing consensus that existed before the 2024 Dietary Guidelines for Indians.

Front-of-package nutrition labelling is designed to provide clear nutritional information on food packets, enabling consumers to make informed purchasing decisions and adopt healthier eating habits.

<><><> TAPAN/PTI/1327 HRS

SANJIO::RZ EP-I 26.11.2026

UP-SP-MANIFESTO

Samajwadi Party president Akhilesh Yadav today released the party's manifesto for the 2027 Uttar Pradesh Assembly elections in Lucknow. The manifesto is titled 'Jan-Man Ka Manifesto' with the slogan 'Sattais Ka Sankalp, PDA Ka Prannpatra'.

The manifesto outlines proposals on employment, education, healthcare, agriculture, workers, governance and infrastructure. The manifesto promises recruitment to vacant government posts in time-bound manner, transparent hiring and scholarships, skill training, financial support for education abroad and help for start-ups. Party manifesto also promises old pension scheme in its election manifesto.

It gives special emphasis on ensuring high-quality, equitable education for students from PDA communities. SP also promises to start caste-based census so that policies for communities can be developed.

Manifesto promises a 100% waiver of farmers' outstanding electricity bills within three months of forming govt, free power for agricultural

irrigation and up to 300 units of free domestic electricity.

<><><> SUSHIL CHANDRA TIWARI/ LUCKNOW/ MAIL/ 1821

SANJIO EP-I 26.11.2026

MEA MoS - SOMALIA

Minister of State for External Affairs, Pabitra Margherita today met State Minister of Foreign Affairs and International Cooperation of Somalia, Ali Mohamed Omar in New Delhi. They discussed ways to further strengthen bilateral partnership, with focus on developmental cooperation, capacity building and facilitating greater people-to-people connect. In a social media post, Mr Margherita said Somalia is an important maritime neighbour connected by the Indian Ocean.

<><>Suparna/1720